# ఆదిలాబాద్ వార్త



ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 05, జులై 2023 8 పేజీలు


## పోడు పట్టాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు



-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన పోడుపట్టాల ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతా కుమారి ఆదేశాల మేరకు జిల్లాలో అర్హులైన గిరిజన లబ్ధిదారులకు పోడు పట్టాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.

2 లో..

వివరాలు 2 లో..



- సామాన్యులకు అందుబాటులో లేని పరిస్థితి...
- వారం రోజుల్లో రూ.120 దాటిన మిర్చి, టమాట ధరలు
- రూ.500 తీసుకెళ్లిన వారానికి సరిపడ రాని పరిస్థితి
- ప్రభుత్వమే ధరలను అదుపు చేయాలని కోరుతున్న ప్రజలు....

# అకాశాన్నంటిన కూరగాయల.. ధరలు

కూరగాయల సాగుపై ఆసక్తి చూపని రైతులు.....

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా నిత్యావసరాల ధరలు పెరుగుదల ప్రజలకు భారంగా పరిణమించి ఒక వైపు నానా అవస్థలు పడుతుంటే మరోవైపు కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. ఒక్కసారిగా కూరగాయల ధరలు నింగినంటడంతో ప్రజలకు పాలుపోవడం లేదు. సామాన్యులకు వీటి ధరలు అందుబాటులో లేకుండా పోయాయి. రోజువారీ కూలీల పరిస్థితి అధ్వానంగా తయారైంది. కూరగాయలు కొనుగోలు చేసుకోలేక పచ్చళ్ళతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి, పేదవాడికి మూడు పూటలా కడుపు నిండా భోజనం చేసే పరిస్థితులు కనిపించడం లేదు. పొద్దస్తమానం కూలీ పనులకు వెళ్లే కూలీలు ఇబ్బందులు వర్ణనాతీతం. ఒకేసారి రెండింతలు ధరలు పెరగడం ప్రజలను ఆందోళనకు గురౌవుతూన్నారు. టమాట, మిర్చి, బీన్స్, చిక్కుడు, బీరకాయలు, క్యాప్సికం, బెండకాయ, వంకాయ, క్యారెట్, సొరకాయ, పొట్లకాయ, కాలీఫ్లవర్ తదితర కూరగాయల ధరలు కిలో రూ.100కు పైగా పెరిగాయి.

2లో...

## గిరిజనులకు, గిరిజనేతరులకు అటవీ హక్కు పత్రాల..... పంపిణీ





అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

*ఉట్నూర్, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో నాలుగు లక్షల ఎక రాలను ఒక లక్షా 52వేల కుటుంబాలకు అటవీ హక్కు పత్రాలు కల్పించ డం జరుగుతుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు కేబీ కాంప్లెక్స్‌లోని కుమురం భీమ్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ కోసం పోరాటం చేసిన కొమురంభీం ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులు, గిరిజనేతరులకు అటవీ హక్కు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.

2 లో..

## స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి





2 లో..

## ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం

-మన ఊరు మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
-అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి మౌళిక సదుపాయాలతో నాణ్యమైన విద్య
--జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

జిల్లాలో చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమం పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.

## అక్రమంగా అటవీ ప్రాంతాన్ని సరికితే పీడియాక్ట్ కేసు నమోదు



7లో...

అటవీశాఖ అధికారి జైపాల్‌రెడ్డి

*సారంగాపూర్, ప్రభాతవార్త :*

సారంగాపూర్ మండలం కౌట్ల గ్రామ సమీపాన 1093 కంపార్ట్‌మెంట్ అటవీ ప్రాంతం నందు 2004 సంవత్సరంలో అక్రమంగా కౌట్ల, స్వర్ణ వాసులను అటవీ ప్రాంతం నుంచి కాలిచేయించి దాదాపు 334 హెక్టార్ల భూమిని అటవీశాఖ వారు ఆధీనంలోకి తీసుకుని అట్టి రిజర్వ్ అటవీనందు హరితహారంలో భాగంగా మొక్కలు పెంపకం కొరకు వాడనున్నారు.

# అకాశాన్నంటిన కూరగాయల ధరలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజ తరువాయి :** ఒకేసారి రెండింతలు ధరలు పెరగడం ప్రజలను ఆందోళనకు గురౌవుతూన్నారు. టమాట, మిర్చి, బీన్స్, చిక్కుడు, బీరకాయలు, క్యాప్సికం, బెండకాయ, వంకాయ, క్యారెట్, సొరకాయ, పొట్లకాయ, కాలీఫ్లవర్ తదితర కూరగాయల ధరలు కిలో రూ.100కు పైగా పెరిగాయి. కిలో మిర్చి రూ.120 నుండి వరకు, బీన్స్ రూ.120 నుండి 160, టమాట రూ.100 చిక్కుడు కాయలు రూ.70 నుండి 100 ధర పలుకుతుంది. ఆకుకూరల ధరలు కూడా కిలో రూ.80కి చేరడం, మిగిలిన కూరగాయలు కూడా కిలో రూ.80 నుండి 100 వరకు చేరాయి. ఉల్లిపాయ కిలో రూ.25 బంగాళాదుంప కిలో రూ.30 నుండి 35 వరకు ధర పలుకుతుంది. అల్లం కిలో ధర రూ.300 చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా ధరలు రిటైల్ మార్కెట్లో విపరీతంగా పెరిగాయి. రైతు బజార్లో కొత మేరకు ధరలు తక్కువఉన్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో తప్ప కూరగాయల సాగుకు రైతులు ఆశక్తి చూపడం లేదు. పంట సాగు చేసిన గిట్టుబాటు ధర లేక దళారుల చేతుల్లో మోసపోవాల్సి వస్తుంది. వాతావరణం అనుకూలించకపోవడం, నిర్దేశించిన ఎకరాల్లో కూరగాయలు సాగు చేయకపోవడంతో ఉత్పత్తి తగ్గింది. ఈ ఏడాది వేసవి అకాల వర్షాలు, ఈదురు గాలు, వడగండ్ల వానకు సాగు చేసిన పంటలు తీవ్ర స్థాయిలో దెబ్బతిన్నాయి. ముఖ్యంగా ఏప్రిల్, మే మాసాల్లో రెండు, మూడు పర్యాయాలు అకాల వర్షాలు వడగండ్ల వానలు వచ్చిన సంగతి తెలిసిందే, వేలాది ఎకరాల్లో వరితో పాటు కూరగాయలలు, పండ్ల తోటలకు నష్టం వాటిల్లింది. ఈ నేపథ్యంలో కూరగాయల ధరలు భగ్గుమంటున్నాయి. తెలంగాణకు సరిహద్దు రాష్ట్రల నుండి దిగుమతి చేసుకునే



పరిస్థితులు అనుకూలంగా లేవు, ఉత్పత్తి తగ్గి వినియోగం పెరగడంతో ధరలు కూడా సామాన్యులకు అందకుండా ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే కూరగాయలు కొనలేక ప్రజలు వచ్చడి మెతుకులతో కడుపు నింపుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

**-కూరగాయల సాగుపై ఆసక్తి చూపని రైతులు.....**

ఏటా కూరగాయాల పంటల సాగు తగ్గుతుంది. ఒక వైపు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నప్పటికి వాతావరణం పరిస్థితుల దృష్ట్యా పెట్టుబడులు పెరగడం, అధికంగా శ్రమ పడాల్సి రావడం, చీడపీడల బెడద, గిట్టుబాటు ధర లభించకపోవడం, తదితర కారణాలు వెంటాడుతుండంతో రైతులు ముందుకు రావడం లేదు, కూరగాయల సాగు పట్ల ఉత్సాహం చూపడం లేదు. ఆరుగాలం కష్టించి కూరగాయల పంటలు సాగు చేసినా, తీరా పంట చేతికొచ్చే సమయానికి ఏదో ఒక ప్రతిబంధకం ఏర్పడడంతో రైతులను కోలుకోలేని దెబ్బ తీస్తుంది. దీంతో కూరగాయల ఉత్పత్తి తగ్గుతుంది. రైతులు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిసారిస్తున్నారు.

**-ప్రభుత్వం కూరగాయల పంటలపై అవగాహన కల్పించి ప్రోత్సహించాలి....**

ప్రభుత్వం యువరైతులను ప్రోత్సహించాలి, నాణ్యమైన విత్తనాలను అందించి, సమయా నుకులంగా ఎరువుల అందుబాటులో ఉంచినట్లయితే నకిలీ విత్తనాల బెడద నుంచి ఎరువులను ఎక్కువ రేట్లకు అమ్మే దళారుల నుంచి, ముప్పును తప్పించుకోగలుగుతారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందించి, వారి వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ, పంటల దిగుబడికి సరైనా మార్గదర్శనం చేయాలి. దళారీ వ్యవస్థను ప్రోత్సహించకుండా రైతులే స్వయంగా విక్రయించేందుకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలి. తమ దిగుబడులను కాపాడుకునేందుకు కోల్డ్ స్టోరేజిలను, గిడ్డంగులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలి. మార్కెటింగ్ సౌకర్యాన్ని కూడా పూర్తిస్థాయిలో కల్పించినప్పుడే వారికి భరోసా వచ్చి ఈ కూరగాయల సాగు వైపు మళ్లే అవకాశం ఉంటుంది. ఏది ఏమైనప్పటికి ప్రజల ఇబ్బందుల దృష్ట్యా అదుపు తప్పిన కూరగాయల ధరలను అదుపు చేయడంలో పాలకులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-మధ్యాహ్న భోజనం, నిర్వహించే ఏజెన్సీలకు తప్పని తిప్పలు....

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహించే ఏజెన్సీలకు కూరగాయల ధరల పెరుగుదల భారమైంది. తమకు ప్రభుత్వం చెల్లించే బిల్లులు పెరిగిన కూరగాయల ధరలను పోల్చుకుంటే మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించలేమంటున్నారు. అప్పుల పాలు కాకతప్పదని వాపోతున్నారు. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కూరగాయల ధరలు పెరగడంతో నష్టం వస్తుందని ఏజెన్సీలు నిర్వహించే టెండర్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ధరలు ఇలాగే కొనసాగితే పేద విద్యార్థుల కడుపు నింపడం కష్టతరమయ్యే పరిస్థితులు గోచరి స్తున్నాయి.

## గిరిజనులకు, గిరిజనేతరులకు అటవీ
# హక్కు పత్రాల పంపిణీ

ఉట్నూర్, ప్రభాతవార్త:



**మొదటి పేజ తరువాయి :** రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాలను ఒక లక్షా 52వేల కుటుంబాలకు అటవీ హక్కు పత్రాలు కల్పించడం జరుగుతుందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు కేబీ కాంప్లెక్స్‌లోని కుమురం భీమ్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ కోసం పోరాటం చేసిన కొమురంభీం ఉద్యమ స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులు, గిరిజనేతరులకు అటవీ హక్కు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఆదిలాబాద్‌జిల్లాలో 12222 కుటుంబాలకు 31683 ఎకరాలు, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 15254 కుటుంబాలకు 44750 ఎకరాలు, మంచిర్యాల జిల్లాలో 2403 కుటుంబాలకు 5024 ఎకరాలు, నిర్మల్ జిల్లాలో 7253 కుటుంబాలకు 20051 ఎకరాలకు అటవీ హక్కు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఖానాపూర్ శాసన సభ్యురాలు రేఖ శ్యామ్ నాయక్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లనాటి కలను ప్రభుత్వం నేడు సాకారం చేసిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ హక్కులకు చట్టబద్ధత కల్పిస్తూ ప్రభుత్వం పోడు వ్యవసాయం చేసుకొనే వారిని సర్వే చేసి అర్హులైన వారికి పట్టాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఐటీడీఏ పీఓ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆదిమ గిరిజన సహఫ్ మండలిచైర్మన్ కనక లక్కేరావు, తెలంగాణ మహిళ కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీజ, డీడీ డాక్టర్ దిలీప్‌కుమార్, ఎంపీపీ జయవంతరావు, వివిధ మండలాల చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## స్పష్టమైన ఓటరు జాబితా
# రూపొందించాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో,ప్రభాతవార్త :

**మొదటి పేజ తరువాయి :** స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించే విధంగా అధికారులు, రాజకీయ పార్టీల ఏజెంట్ల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడె హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, డీఆర్ఓ రాజేశ్వర్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి తప్పులు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని, 18 సంవత్సరాల వయసు దాటిన ప్రతీ ఒక్కరు తమ ఓటు వివరాలను నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి దూరంగా ఉన్న ఓటర్లను సమీప పోలింగ్ కేంద్రానికి మార్చుకునే విధంగా అవకాశం కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, రాజకీయ పార్టీల పూర్తి స్థాయి ఏజెంట్లు ఇంటికి వెళుతున్న సందర్భంగా చనిపోయిన, రెండు ఎపిక్ కార్డులు కల్గిన వారి వివరాలను గుర్తించి భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నూతనంగా నమోదైన ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణికి చర్యలు తీసుకోవాలని, 1 వేయి 300 ఓటర్లు దాటి పోలింగ్ కేంద్రానికి అదనంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకొని ఓటరు జాబితాలో పేర్లు తప్పులు ఉన్న వాటిని సవరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పోడు పట్టాల పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

**మొదటి పేజ తరువాయి :**మంగళవారం జిల్లాలోని కాసిపేట మండలంలో ఏర్పాటు చేసిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ పి.గౌతమి, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, బెల్లంపల్లి ఆర్.డి.వో శ్యామల దేవితో కలిసి హాజరై పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏండ్లుగా అటవీ భూములను చదును చేసి సాగు చేసు కుంటున్న అర్హులైన గిరిజన లబ్ధిదారులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ చట్టం ప్రకారం ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు




పట్టాలు పంపిణీ చేయడం జరుగు తుందని తెలిపారు. జూన్ 30న కొమురం భీం ఆసిఫాబాద్ లోఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ ఆరావు లాంఛనంగా పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. జిల్లాలో 2వేల 403 మంది అర్హులైన గిరిజన లబ్దిదారులకు 5వేల 400 ఎకరాలకు సంబంధిత పోడు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో బెల్లంపల్లి నియోజకవర్గంలోనే 1వేయి 396 మందికి 9వేల 300 ఎకరాలు పంపిణీ చేడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో గుర్తించి లబ్దిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పోడు పట్టాలు పొందిన రైతుల బ్యాంక్ ఖాతాల వివరాలు సేకరించి వానాకలం సంబంధించి రైతు బంధు డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఒకే రకమైన పంట పండించకుండా పంట మార్పిడి చేస్తూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పంట మార్పు చేసి కూరగాయలు, పత్తి ఇరత ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ అధికారులతో
# సమీక్ష సమావేశం

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటి పేజ తరువాయి** మంగళవారం జిల్లాలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో మన ఊరు-మన బడి పాఠశాలల అభివృద్ధి పనులపై విద్యాశాఖ అధికారి యాదయ్యతో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాలతో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన మన ఊరు- మన బడి కార్యక్రమం మొదటి విడతలో జిల్లాలో 248 పాఠశాలలు ఎంపిక చేయబడి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆయా పాఠశాలల్లో అభివృద్ధి పనుల పురోగతి తుది దశలో ఉందని, మాసంతంలోగా పూర్తి చేసే విధంగా అధికారుల ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలకు సంబంధించిన కాంపోనెంట్స్, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీకి సంబంధించి వివరాలతో నివేదిక అందించాలని, ఇంజనీరింట్ విభాగం ఈఈ లకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీలకు సంబంధించిన ఈఈ., డి.ఈ., ఎ.,ఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అధికారమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు కృషిచేయాలి

**- బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**





బీజేపీ అధికారమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరు కృషిచేయాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రోజు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్య క్రమంలో భాగంగా 3వ రోజు పట్టణ అధ్యక్షులు సాదం అరవింద్ ఆధ్వర్యంలో న్యూ బస్టాండ్ ప్రాంతంలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్యే మహే శ్వర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బీఆర్ ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని, దీనిపై ప్రతీ ఒక్కరికి తెలియాలని, అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్య క్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, పెద్దపల్లి జిల్లా ఇంచార్జి రావుల రాంనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్, అలివేలు మంగ, జిల్లా కార్యదర్శి గాదె విలాస్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రజిని వైద్య, అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీ, జడ్పిటిసి తక్కల రమణరెడ్డి, సీనియర్ నాయకులు అంజుకుమార్‌రెడ్డి, ముత్యంరెడ్డి, సరికెల గంగన్న, మార గంగారెడ్డి, ఓడొసెల శ్రీనివాస్; అడెపు సుధాకర్, ఏలేటి లింగారెడ్డి, రచ్చ మల్లేష్ పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పథకాలను ఇంటింటికి చేరవేయడమే లక్ష్యం

**- మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



పేద ప్రజల కోసం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి చేరవేయడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త ముందుండాలని బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా 3వ రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్ ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర్‌రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రధాని మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధిని ప్రజలకు వివరిం చారు. కరోనా సమయంలో వ్యాక్సీన్, ఉచిత రేషన్ బియ్యం, ఇలాంటి అనేక విషయాలను మోడీ ప్రవేశపెడు తున్నారని ప్రజలకు తెలిపారు. కుటుంబ పాలన అంతమొందించాలంటే స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అవినీతిని అరికట్టేందుకు భారతీయ జనతాపార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- డిఆర్‌డివో పీడి విజయలక్ష్మి**

**కడెం, ప్రభాతవార్త :**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఆర్‌డివో పీడి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కడెం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో మండల కార్యదర్శులు అంగన్‌వాడీ టీచర్లు, హెల్త్ సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి చుట్టూ ఎక్కడా కూడా మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుద్య పనులను ఎప్పటికప్పుడు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కడెం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శివకుమార్, హెల్త్ సిబ్బంది జయలలిత, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంపాక్ట్ ఫౌండేషన్ ఇంటికో స్పీకర్.. ఊరికో ట్రేయినర్

**కడెం, ప్రభాతవార్త :**




ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని మినర్వా హోటల్లో జరిగిన ట్రేనీ-ట్రేయినర్ వర్క్‌షాపులో కొండుకూర్ గ్రామానికి చెందిన లింగాల వెంకటేష్ ట్రేయినర్ సర్టిఫికెట్ పొందడం జరిగింది. ఇంపాక్ట్ ఫౌండేషన్ చేపట్టిన ఇంటికో స్పీకర్–ఊరికో ట్రేయినర్ కార్యక్రమంలో భాగంగా గతంలో30 రోజుల పాటు ఆన్‌లైన్‌లో శిక్షణ తరగతులు నిర్వహించి ఇందులో క్వాలిఫై అయిన స్పీకర్లకు ఈనెల 12వ తేదిల్లో సికింద్రాబాద్‌లో మినర్వా హోటల్లో ట్రేయినింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ట్రేయినింగ్‌కి ఫౌండేషన్ ఫౌండర్ గంపా నాగేశ్వర్ మార్గదర్శనం చేయగా కోఆర్డినేటర్ సీనియర్ సైకాలజిస్ట్ అండ్ మోటివేషనల్ స్పీకర్ నలినీ వారి ట్రేయినర్స్ సుధీరన, శ్యాంరాథోడ్, మహేష్, శ్రీనివాస్, యాదగిరి, రాజశేఖర్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఫ్2 సినిమా ఫేం సందీప్, ఫిదా ఫేం గీతా భాస్కర్ హాజరై సర్టిఫికెట్లను అందజేశారు. ఆనందంగా ఉందనఇ లింగాల వెంకటేష్ తెలిపారు.

## ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని రాజురా గ్రామానికి చెందిన లబ్ధిదారులు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ లోకేశ్వరం మండలం రాజురా గ్రామాన్ని సందర్శించడం జరిగిందని ఆయన తెలిపారు. అక్కడ కొందరు తమను సంప్రదించగా గత రెండు మూడు సంవత్సరాల నుంచి ఆసరా పెన్షన్లు రావడం లేదని, వెంటనే స్పందించి వారందరితో కలిసి మంగళవారం రోజు కలెక్టర్‌కు విన్నవించడం జరిగిందని ఆయన తెలిపారు. అందుకు కలెక్టర్ వరుణ్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని సయ్యద్ హైదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ హైదర్‌వెంట ఆప్ పార్టీ నాయకులు, రాజురా గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## కాంగ్రెస్ పార్టీలో మహిళల చేరిక

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్మల్ నియోజకవర్గ నాయకులు పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా ఇంచార్జి ఎంబడి రాకేష్ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేశ్వర్, టౌన్ మాజీ అధ్యక్షులు నాందేడపు చిన్ను, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యకు నివాళులర్పించిన జాన్సన్ నాయక్

**ఖానాపూర్, ప్రభాతవార్త :**



మంగళవారం రోజున దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఖానాపూర్ మండలం తర్లపాడ్ వద్ద సాయుధ పోరాట స్ఫూర్తి దొడ్డి కొమురయ్యకి బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు భుక్యా జాన్సన్ నాయక్ నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం బలమైన ఉద్యమంగా మారడానికి 19 ఏళ్ల దొడ్డి కొమురయ్య అమరత్వం ప్రధాన కారణం అని, తెలంగాణ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి త్యాగాన్ని స్మరిస్తూ ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. వారివెంట ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్‌లో ఘనంగా దొడ్డికొమురయ్య వర్ధంతి

**నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం రోజు దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి దొడ్డికొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రైతాంగ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య అని, నైజాం తూటాలకు బలైన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. కలెక్టర్ వెంట పలువురు అధికారులు ఉన్నారు.

# బెల్లంపల్లి పట్టణ మండలంలోని స్థానిక సమస్యలను పరిష్కరించాలి

**-బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ రేగుంట చంద్రశేఖర్**

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి పట్టణంలో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బుధవారం రోజున ఆర్డీవో కార్యాలయంలో ప్రజా సమస్యలపై ధర్నా నిర్వహించి మెమోరండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇల్లు లేని పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ఆరు లక్షలు కేటాయించాలని, బెల్లంపల్లి పట్టణంలో నివసిస్తున్న అందరికి గంగా నీరు అందించాలని, అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, ఆసరా తదితర పెన్షన్లు ప్రతి నెల మొదటి వారంలోనే ఇవ్వాలని, పోడు సాగుదారులందరికి సర్వే పూర్తి చేసి పట్టాలు ఇవ్వాలి, ఫారెస్ట్ అధికారులు తిరస్కరించే విధానాన్ని మార్చుకోవాలి. గూగుల్ మ్యాప్ ప్రమాణికం కాదు 2006 చట్టం ప్రకారం గ్రామ సభలో తుది నిర్ణయం, ధరణి పోర్టల్లో లోసుగులు తొలగించి భూ సమస్యలు పరిష్కరించాలి, రైతు రుణమాఫీ అమలు చేయాలని, దళితులకు దళిత బంధు, బిసిలకు బిసి బంధు గిరిజనులకు గిరిజన బంధు పథకాలు అమలు చేయాలని అర్హులైన వారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లను ఇవ్వాలి. స్థలం లేని వారికి స్థలం కేటాయించి రూపాయలు ఆరు లక్షలు ఇల్లు కట్టుకొనుటకు, బెల్లంపల్లి పట్టణంలోని 170 సర్వేనెంబర్ అన్యక్రాంతం అవుతున్న లేదా కబ్జాకు గురవుతున్న భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని అర్హులైన పేదవారికి ఇండ్ల స్థలాలకు ఇవ్వాలి, బెల్లంపల్లి మండలంలో కన్నాల గ్రామ పంచాయతీ పరిధిలోని 112 సర్వే నెంబర్, 60 సర్వే నెంబర్లలో భూములను ఆక్రమించుకున్న ఆక్రమ దారుల నుండి వాటిని ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకుని అర్హులైన పేదలకు ఇవ్వాలి, భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతులకు ఏకకాలంలో ఒక లక్ష రుణమాఫీ చేయాలి. దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలి. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3016 రూపాయలు ఇవ్వాలని, దళిత బంధు పథకాన్ని పారదర్శకంగా అన్ని సామాజిక వర్గాలకు ఇవ్వాలి. మండలంలోని ఉపాధి హామి పథకాన్ని నిర్విరామంగా సంవత్సరానికి 200 రోజులు కూలీ కల్పించాలి, అట్టి కూలీదారులకు రోజుకు రూపాయలు 600 ఇవ్వాలి. పనిచేసిన వారంలోనే బిల్లులు చెల్లించాలి. మండలంలోని అన్ని గ్రామాలకు రోడ్ల సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థను పకడ్బంధీగా ఏర్పాటు చేయాలి. పట్టణంలోని సింగరేణి ప్రాంతంలో ఇల్లు కట్టుకున్న అర్హులైన వారందరికి వెంటనే ఇండ్లపట్టాలు ఇవ్వాలని అన్నారు. తదితర డిమాండ్లతో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి రేగుంట చంద్రశేఖర్, చిప్ప నర్సయ్య, బొంతల లక్ష్మీనారాయణ, బియ్యాల ఉపేందర్, అక్కేపల్లి బాపు, గుండా చంద్రమాణిక్యం, ఆడెపు రాజమౌళి, మేకల రాజేశం, వెల్తురి శంకర్, నాయకులు రత్నం రాజం, బొంకురి రామచందర్, గోమాస గంగారం, బుడిమ వెంకటేష్, కందుల సుదర్శన్, మేకల తిరుపతి, పి.సహదేవరావు, ఎస్.నరేష్, కలగూర లింగయ్య, ఇనుముల రాయమల్లు, మారుమూల నర్సయ్య, కాల్వ చిన్న మల్లయ్య, సింగారావు భరత్, చిప్పకుర్తి బాపు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

**-ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిస్తూ, ప్రమాద రహిత సింగరేణికి కృషి చేయాలని శ్రీరాంపూర్ ఏరియా రక్షణ అధికారి శ్రీధర్ రావు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ3,3ఏ గనిలో మంగళవారం రక్షణ అవగాహన డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా రక్షణాధికారి శ్రీధర్ రావు మాట్లాడుతూ వ్యక్తిగత భద్రత, బాధ్యతలు, ప్రమాదాల నివారణకు, సురక్షిత పని విధానాలపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. పని స్థలాల్లో వ్యక్తిగత రక్షణ పరికరాలు విధిగా ధరిస్తూ అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని కోరారు. ఉద్యోగులు ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఉద్యోగులు రక్షణ చర్యలు పాటించేలా మాఇనటర్లు, ఇంప్లిమెంటర్లు చూడాలన్నారు. ఉద్యోగులు సెల్ఫ్ రెస్క్యూయర్ కిట్లనుఅండర్ గ్రౌండ్‌లో పెట్టుకునేందుకు వీలుగా ప్లాట్ ఫారం ఏర్పాటు చేయడం జరుగుతుందని గని డివైజియంఎస్ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గని సేఫ్టీ ఆఫీసర్ జి.శ్రీధర్ రావు, ఫిట్ సెక్రటరీ రిక్కల గోపాల్, అడిషనల్ మేనేజర్ మహేందర్, డిప్యూటీ మేనేజర్ చంద్రమౌర్య, డివైఎస్ఈ ప్రేమ్‌కుమార్, వెంటిలేషన్ ఆఫీసర్ అరుణ్ కుమార్, ఇంజనీర్ సాయి శ్రావణ్, సీనియర్ అండర్ మేనేజర్ పూర్ణచందర్, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్స్, ఇతర అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# వచ్చేది బిజేపి ప్రభుత్వమే

హాజీపూర్, ప్రభాతవార్త



హాజీపూర్ మండల కేంద్రంలో బిజేపి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బిజేపి పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. తమిళ నాడు నుంచి వచ్చిన పార్టీ విస్తారక్ అరుసుతో కలిసి ఇంటింటికి వెళ్లి గత వారం రోజులు హాజీపూర్ మండలంలో పర్యటించి కేంద్ర ప్రభుత్వాలను వివరించడంతో పాటు గ్రామాల్లో పర్యటించి పార్టీ స్థితిగతులను పార్టీకి వివరించడానికి ఒక ప్రణాళిక బద్దమైన సమాచారాన్ని రూపొందించి రాష్ట్రానికి వెళుతున్న సందర్భంగా హాజీపూర్ మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం విస్తారక్ కమిటీకి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజేపి పార్టీ మండల అధ్యక్షులు బొలిశెట్టి తిరుపతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత విధానాలను ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవినీతి, కుంభకోణాలకు తావులేకుండా సాటుతున్న మోది పాలనను ప్రతి ఒక్కరూ బలపర్చాలని కోరారు. అంతర్జాతీయ వేదికపై భారత్ గ్రాఫ్ పెరగడానికి ప్రధాని తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాలే కారణమన్నారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలన్ని భారత్‌తో చెలిమికి ప్రయత్నిస్తున్నాయంటే అది మోది గొప్పతనమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తారక్ వరగంతం రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి మడిపల్లి సత్యం, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మారు వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాజనర్సు, చౌకాకరి రాకేష్, కోటి ప్రశాంత్, హనుమండ్ల శ్రీనివాస్, గౌరయ్య, బొడ్డు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## దళిత రత్న అవార్డు గ్రహిత కుంభాల రాజేష్‌కు సన్మానం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



దళిత రత్న అవార్డు గ్రహిత కుంభాల రాజేష్‌ను బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్ఐలు గాదర్ది రమేష్, విక్టర్ శాలువాతో సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టన అధ్యక్షులు దాసరి ప్రతాప్, మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఎరుకల నర్సింగ్, బెల్లంపల్లి పట్ట ప్రధాన కార్యదర్శి పైడిమల్ల చంద్రశేఖర్, కార్యదర్శి సోగాల రవి కుమార్, కోశాధికారి పట్నం చక్రధర్, గౌరవ అధ్యక్షులు సుంకిత సమ్మయ్య, పట్టణ యూత్ అధ్యక్షులు కట్ల కుమార్, జిల్లా నాయకులు పట్టి రాము, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ డిగ్రీకి దరఖాస్తు చేసుకోండి

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ చదివేందుకు దరఖాస్తు చేసుకోవాలని కోర్డినేటర్ ఎం.గోపాల్ తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ చేయాలనుకునే ఇంటర్మీడియట్ తత్సమాన అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఐటిఐ, ఓపెన్ ఇంటర్ తదితర కోర్సులు పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరాలనుకునే వారు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31 చివరి తేదీ అని తెలిపారు. మరిన్ని వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో సంప్రదించవచ్చని కోఆర్డినేటర్ ఎం. గోపాల్ తెలిపారు.

## మనోహర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఆదివాసీ ఉద్యమ నేత, ఆదివాసీల్లో మూఢ నమ్మకాల నిర్మూలన కృషి చేస్తూ, ఆదివాసీ సమస్యలపై నిరంతరం పోరాడిన మెస్రం మనోహర్ ఆశయ సాధనకు కృషి చేయాలని టీజీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంకా రాఘవులు అన్నారు. సోమవారం మండలంలోని పిప్రి (లక్కుగూడ) గ్రామంలో టీజీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మెస్రం మనోహర్ ప్రథమ వర్ధంతిని జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా లంకా రాఘవులు మాట్లాడుతూ ఆదివాసుల హక్కుల సాధనకై భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ఏజెన్సీ చట్టాల పరిరక్షణ, మూఢనమ్మకాల నిర్మూలనకు పాటు పడిన గొప్ప నాయకుడని అన్నారు. ఈకార్యక్రమంలో టీజీఎస్ జిల్లా అధ్యక్షుడు ఉయిక విష్ణు, ఉపాధ్యక్షుడు నాగోరావు, గ్రామ పటేల్, ఎంపీటీసీ సుంగు, నాయకులు మెస్రం నర్మద, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెండవ దశ మన ఊరు మనబడి పనులకు సిద్ధం కావాలి

-రాష్ట్ర సమగ్ర శిశు సంయుక్త సంచాలకులు రాజీవ్

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండో దశ మన ఊరు మన బడి పనులకు సిద్ధం కావాలని రాష్ట్ర సమగ్ర శిక్ష సంయుక్త సంచాలకులు రాజీవ్ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లాలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మండల విద్యాధికారులు, జిల్లా స్థాయి ప్రధా నోపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మన ఊరు మనబడి మొదటి దశ పనులు నెల రోజుల్లో పూర్తి చేయాలని మండల విద్యాధికారులను, ప్రదానోపా ధ్యాయు లను ఆదేశించారు. త్వరలోనే రెండో దశ మన ఊరు మన బడి పనులు ప్రారంభమవుతాయని, ఆ దశలో రాష్ట్రంలోని అన్ని కేజీబివిలు ఆరద్శ పాఠశాలలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ఉంటాయని తెలిపారు. అదే విధంగా విద్యార్థుల కొరకు ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఏకరూప దుస్తులు, టెక్స్ట్ పుస్తకాలను, నోట్స్ పుస్తకాలను సరైన సమయంలో అందజేసి విద్యార్థులను గుణాత్మక విద్య వైపు మళ్లించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ మాట్లాడుతూ రేపటిలోగా జిల్లాలోని క్యాడర్ స్ట్రెంతును పూర్తి చేసి జిల్లా విద్యాశాఖలోని ఆఫీసులో సమర్పించాలని , రాష్ట్ర సంయుక్త సంచాలకులు తెలియజేసిన వాటిని పాటిస్తూ జిల్లాను అభివృద్ధి చెందడంలో తోడ్పాటును ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏసీజీ ఉదయబాబు, కోఆర్డినేటర్లు ఆర్ సుభాష్, ఎం. భరత్ కుమార్, సత్తయ్య, జంబోజు అబిద్ అలీ, మండల విద్యాధికారులు, జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# షీటీం సేవలపై విద్యార్థులకు అవగాహన

**కాగజ్‌నగర్ టౌన్, ప్రభాతవార్త :**




కాగజ్‌నగర్ పట్టణంలోని జడ్పిహెచ్‌ఎస్ (ఓల్డ్) తెలుగు, ఉర్దూ మీడియం పాఠశాలలో మంగళవారం షీటీం సేవలపై అవగాహన కల్పించినట్లు షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు షీటీం, ఆధ్వర్యంలో షీటీం సేవల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. షీటీం పనితీరు. షీటీం సేవలపై మహిళల అక్రమ రవాణా, మహిళల హెల్ప్‌డెస్క్, బాల కార్మికులు,బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, సోషల్ మీడియా వేధింపులు,లింగ సమానత్వం, తదితర వాటి గురించి విద్యార్థులకు వివరించారు. మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 8712670565 కాల్ చేయాలన్నారు. మహిళల భద్రతకే షీటీం పనిచేస్తుందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షీటీం సిబ్బంది రమా, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

**కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీస్పెషాలిటి ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపకులు మరియు బీజేపి కుమ్రం భీం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరంలో 16 మంది హాజరు కాగా వారిలో 9 మందికి శస్త్ర చికిత్స అవసరమని ఈ సందర్భంగా కటి పరీక్షలకు వచ్చిన వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచిత ఆపరేషన్‌లు చేపిస్తామని ఈ ఉచిత కంటి శిబిరం ప్రతీ మంగళవారం నిర్వహిస్తామి ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తమలజిస్ట్ వసీ, గోపి పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం

**జైనథ్, ప్రభాతవార్త:**

మండలంలోని కాప్రి, కరంజి గ్రామాల్లో మంగళవారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ రైతు, యువత డిక్లరేషన్లపై అవగాహన చేపట్టారు. ఈసందర్భంగా టీపీసీసీ కార్యదర్శి గంద్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్ మాట్లాడారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు, రైతు రుణాలను మంజూరు చేస్తామని, రైతులకు ఎకరాకు రూ.15వేలు రైతు బంధు ఇస్తామని, ప్రతి ఆడబిడ్డకు500 వంట గ్యాస్ సిలిండర్ ఇస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీ జిల్లా అధ్యక్షులు సాజిద్‌ఖాన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోడు భూముల హక్కు పత్రాలు పంపిణీ

**ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:**

పోడు వ్యవసాయం సాగు చేస్తున్న ఆదివాసీ గిరిజన రైతులకు పోడు భూముల హక్కు పత్రాలను ఇంద్రవెల్లి ఎంపీడీఓ సర్పంచ్‌లతో కలిసి పంపిణీ చేశారు. మంగళవారం ఉట్నూర్‌లో ఏర్పాటు చేసిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఇంద్రవెల్లి ఎంపీడీఓ పుష్పలత, సర్పంచులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోడు పట్టాలకు అర్హులైన గిరిజన రైతులకు హక్కు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన రైతులు ఆనందించారు. కొన్ని దశాబ్దాల నుంచి కానీ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి పరిష్కరించారని ఆదివాసీ గిరిజన రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డొంగర్ గావ్ సర్పంచ్ రాథోడ్ రాంచందర్, గ్రామ పంచాయతీ జాదవ్ హితేష్, బాదు, పటేల్, శంకర్, దేవు పాల్గొన్నారు.



**కుమురంభీం ఆసిఫాబాద్ వార్త**

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

**కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :**



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్‌తో గుర్తించి ఈస్‌గాం పోలీసులు బాధితుడికి అందజేశారు. కాగజ్‌నగర్ మండలం వాసవి గార్డెన్ సమీపంలో నివాసం ఉంటున్న ఇప్ప నరేష్ మంగళవారం ఈస్‌గాం మార్కెట్‌కు పని నిమిత్తం వెళ్లగా అతనికి సంబంధించిన రెడ్ మీ సెల్ ఫక్షన్ పోగొట్టుకున్నాడు. ఈ విషయాన్ని ఈస్‌గాం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ జగదీష్ ఆదేశానుసారం పిసి నయీమ్ సీఈఐఆర్ పోర్టల్‌లో ఐఎంఈఐ నెంబర్ ఆధారంగా సెల్‌ఫోన్‌ను కనుగొని నరేష్‌కు మంగళవారం అప్పగించినట్లు తెలిపారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్ తిరిగి అప్పగించిన పోలీసులకు బాధితుడు ధన్యవాదాలు తెలిపారు.

# హక్కుల సాధన కోసం పోరాడుతాం

**ఆసిఫాబాద్ రూరల్,ప్రభాతవార్త :**



గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం శ్రమదోపిడికి గురిచేస్తుందని ఏఐటియూసి జిల్లా అధ్యక్షుడు దివాకర్ ఆరోపించారు. మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆసిఫాబాద్ ఎంపీడీఓ శశికళ, ఎంపీఓ ప్రసాద్‌లకు వేరు వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ హక్కుల సాధన కోసం జూలై 6న జరిగే నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కేసిఆర్ గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సమ్మెలో జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్మికులు ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల పంపిణి

**సిర్పూర్ (టి),ప్రభాతవార్త :**



సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రోజున రైతులకు ఉచితంగా కంది విత్తనాలు వ్యవసాయ అధికారులు పంపిణి చేశారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటి మిషన్ ఆధ్వర్యంలో రైతులకు 100శాతం సబ్సీడిపై కంది విత్తనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టి) ఏఈఓ కవిత, లోనవెల్లి ఏఈఓ శ్రీనివాస్, వేంపల్లి ఏఈఓ నేహా తపస్సు, చింతకుంట ఏఈఓ శోభారాణి, రైతు సమన్వయ సమితి మెంబర్ చౌదరి నానాజీ, కోఆప్షన్ మెంబర్ కిజర్ హుస్సేన్, ఎంపిటిసిలు సోయల్ హైమద్, తుకారాం, బీఆర్ఎస్ నాయకులు ఉమాజి, ఇఫాత్ హుస్సేన్ పాల్గొన్నారు.

# ఎప్పుడు కూలుతుందో ఏమో..!

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

**-శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ పాఠశాల**
**-పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**
**-ఇబ్బందుల్లో విద్యార్థుల తల్లిదండ్రులు**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన ఊరు- మనబడి కార్యక్రమం తలమడుగు మండలంలో కనబడడం లేదు. మండలంలోని







గిరిజన గ్రామమైన దోర్లిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. ఈ భవనంలోనే ఉపాధ్యాయులు విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠశాల భవనం స్లాబు పైకప్పు పెచ్చులూడి పడుతుండడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ తలలపై ఎక్కడ పడతాయోనని భయాందోళన చెందుతున్నారు. కొద్ది పాటి వర్షం వచ్చిన ఈదురు గాలులు వీచినా ఉరుస్తూ పెచ్చులూడుతున్నాయి. గతంలో కూడా ఈగ్రామంలో పిల్లలు పాఠశాలలో ఎవరు చేరకపోవడం వల్ల 2018-2019 సంవత్సరాల్లో ఏడాది పాటు పాఠశాలనే మూతపడి పోయిన రోజులు కూడా ఉన్నాయి. అప్పటి నుంచి కూడా తల్లిదండ్రులది ఒకే బాధ 30 సంవత్సరాల్లో క్రితం కట్టిన పాఠశాల ఇప్పుడు శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కోలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పాఠశాలపై పక్కన ఉన్న చెట్టు సైతం పాఠశాలపై పడిపోయి వంగిపోయింది. ఈ చెట్టుతో ఎప్పుడు అది కూడా కూలుతుందోనని భయంతో పిల్లలు తల్లిదండ్రులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని చూస్తున్నట్లు ఇక్కడ పరిస్థితి మారింది. గత నాలుగు సంవత్సరాల కిందట కూడా పాఠశాలలో పిల్లల్ని చేర్పకపోవడం కూడా ఇదే కారణంగా తెలుస్తోంది. ఎలాగోలా మళ్లీ విద్యార్థులను చేర్పించిన మూడు, నాలుగు సంవత్సరాల తర్వాత పిల్లలను, పాఠశాలను మాత్రం మండల అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ ఎవరు పట్టించుకోవడం వల్లే పాఠశాల ఈ గతి పట్టిందని విద్యార్థుల తల్లిదండ్రులుఆరోపిస్తున్నారు. ఇప్పుడు ఈ పాఠశాలలో 22 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ఇందులో ఇద్దరు విద్యార్థులు వేరే పాఠశాలకు వెళ్లడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పాఠశాలలోని విద్యార్థులు ఒకే గదిలో 1 నుంచి 5వ తరగతి వరకు చదువుకుంటున్నారు. ఈపాఠశాలలోని విద్యార్థులందరికీ ఒకే టీచర్ ఉండడం ఇంకొక సమస్యగా మారింది. ఇదిలా ఉంటే వర్షాకాలం వర్షం కురిస్తే పాఠశాల ఆవరణలో భారీగా వర్షపు నీరు చేరి బురదమయంగా మారుతోంది. దీనిని చూసిన గ్రామ సర్పంచ్ ఆగ్రామం దగ్గర రైల్వే అండర్ బ్రిడ్జి పనులు నడవడంతో అక్కడి నుంచి మొరం కుప్పలను తెప్పించి పాఠశాల ఎదుట పోయించారు. కానీ 25 రోజులు గడుస్తున్నా ఆ కుప్పలను చదును చేయించడం లేదు. శనివారం ట్రైనింగ్ కలెక్టర్ పాఠశాలను సందర్శించి ఆ కుప్పలను అలా చదును చేయకుండా ఉంచడం వల్ల పిల్లలు పడే అవకాశాలున్నాయని, ఇన్ని రోజులైనా చదును చేయించకపోవడంపై సర్పంచ్‌పై ట్రైనింగ్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేవారు. ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనందిస్తామని చెబుతున్న అధికారులు, పాలకులు శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాలపై దృష్టి సారించడం లేదు. మన ఊరు-మన బడి పథకానికి ఈ పాఠశాలను అధికారులు ఎంపిక చేయకపోవడంతో గ్రామస్తులు విమర్శిస్తున్నారు. పాఠశాల అభివృద్ధికి అధికారులు చర్యలు తీసుకోక పోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిథిల భవనాన్ని తొలగించడమో లేక మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

### పిల్లలను పాఠశాలకు పంపాలంటే భయం వేస్తోంది..

**-మార్కపు నవీన్ ,**
**దోర్లి గ్రామం, విద్యార్థి తండ్రి**



బడి కూలేటట్టు ఉంది. గత మూడు సంవత్సరాల కిందట కూడా ఎవరిని ఈ పాఠశాలలో మా గ్రామస్తులు చేర్పించలేదు. పాఠశాల ఎక్కడ గ్రామం నుంచి వెళ్లిపోతుందని భయంతో బడిలో మళ్లీ మా పిల్లలను చేర్పించాం. మూడు సంవత్సరాలు గడుస్తున్నా నూతన పాఠశాల భవనం మాత్రం కట్టించడం లేదు. ఎక్కడ కూలుతుందోనని భయంతోనే పిల్లలను వేరే చోటికి పంపాలని ఆలోచిస్తున్నాం. 22మంది విద్యార్థులకు ఒకే టీచర్ ఉంది. నూతన భవనం నిర్మించి టీచర్లను ఏర్పాటు చేయాలని కోరారు.

# మున్సిపల్ కమిషనర్ బీఆర్ఎస్ కార్యకర్త నా...!

**- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి**
**లోక ప్రవీణ్‌రెడ్డి**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

మున్సిపల్ కమిషనర్ రోజు రోజుకి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల తయారవుతుందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లోక ప్రవీణ్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పుట్టినరోజు ఉందని మున్సిపల్ అధికారులను, కార్మికులను లబ్ధిపొందిన ప్రతి ఒక్కరిని పుట్టిన రోజు కార్యక్రమంలో పాల్గొనాలని మున్సిపల్ కమిషనర్ డిమాండ్ చేయడం ఎంత వరకు సమంజసం కాదన్నారు. ప్రభుత్వం ఇచ్చే జీతం తీసుకుంటూ జోగురామన్నకు జోగు ప్రేమేందర్‌కు ఇలా మద్దతు పలకడం ఎంటని ప్రశ్నించారు. ఆదిలాబాద్‌లో నీటి కొరత చాలా ఉందని, దానిపై దృష్టిసారించడం లేదు కానీ ఇలా మున్సిపల్ అధికారులను, కార్మికులను బెదిరించడం సరికాదని, ఈవిషయంపై జిల్లా కలెక్టర్



దృష్టిసారించి అధికారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లోక ప్రవీణ్‌రెడ్డి కోరారు.

## బీజేవైఎం నాయకుల అరెస్ట్

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న జన్మదిన సందర్భంగా దుర్గానగర్‌కి వస్తున్నటువంటి ఎమ్మెల్యే జోగురామన్నను అడ్డుకున్న బీజేవైఎం కార్యకర్తలు ఏం అభివృద్ధి చేశారని మా కాలనీకి వస్తున్నావు అంటూ కాన్వాయ్‌ని అడ్డుకోవడం జరిగింది. వారిని పోలీసులు అరెస్ట్ చేసి మావల పోలీసు స్టేషన్‌కు తరలించారు.



# ఆదిలాబాద్ వార్త

## సాయిలింగి వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు

నేరడిగొండ, ప్రభాతవార్త:



పుట్టిన రోజు చాలా ప్రత్యేకం, ఈవిధంగా జరుపుకునే పుట్టిన రోజు ద్వారా పెద్దలతో పాటు పిల్లలకు ధాతృత్వం గురించి తెలియజేయవచ్చు అని భావించి రాథోడ్ పార్వతి అప్పీల్ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో జిల్లాలోని సాయిలింగి వృద్ధాశ్రమంలో వారి కూతురు జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఆదరణకు నోచుకోకుండా తమ వారికి దూరంగా ఉంటూ వృద్ధాశ్రమంలో నివసిస్తున్న నిరుపేద వృద్ధులకు మంచి పౌష్టికాహారాన్ని అందజేసి కేక్ కట్ చేసి కేకును పంచి వృద్ధుల యొక్క ఆశీస్సులను పొందారు. కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి యొక్క దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదిలాబాద్ జిల్లా ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ నర్సింగ్‌రావు, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సెల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎస్‌కె సంషుద్దీన్, రాథోడ్ పార్వతితో పాటు వాంకిడి మాజీ ఎంపీటీసీ సుశీల రాథోడ్, రవీందర్ రాథోడ్, రాజుర గ్రామస్తులు లక్ష్మీ జాదవ్, టీచర్ మంగళసింగ్ జాదవ్, శ్రీకాంత్ జాదవ్ పాల్గొన్నారు.

## చల్లగా చూడాలని అడవి తల్లికి ఆదివాసుల ఆకాడీ పూజలు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఆదివాసీ గ్రామాలలో ఆకాడీ పండుగలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆషాఢ మాసంలో వచ్చే ఆకాడీ పండును మొదటి పండుగా భావించి జరుపుకుంటారు. ఆదివాసుల సంస్కృతి సంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి పాడిపంటలు సమృద్ధిగా పండి జంతువులు,, పక్షులు ఆరోగ్యంగా ఉండేటట్టు చల్లంగా చూడాలని అడవి తల్లికి వేడుకుంటారు. లక్ష్మణ్ రేఖ లాంటి ఒక గీతను గీసి పశువులను గీతపైనుంచి దాటిస్తారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేస్తారు. సాయంత్రం ఏత్మసూర్ పేన్‌కు ప్రత్యేక పూజలు చేస్తారు. మంగళవారం ఆకాడీ పండుగను పురస్కరించుకొని శంకర్‌గూడ, దొంగర్‌గావ్ గ్రామాలలో ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పటేళ్లు, దేవా మహాజన్‌లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఉట్నూర్ నూతన సీఐ రామకృష్ణ

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా నూతనంగా బదిలీపై వచ్చిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ మంగళవారం పట్టణంలో ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్ నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు పలు సూచనలు తెలియజేశారు.

# అక్రమంగా అటవీ ప్రాంతాన్ని నరికితే పీడియాక్ట్ కేసు నమోదు చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండలం కౌట్ల గ్రామ సమీపాన

1093 కంపార్ట్‌మెంట్ అటవీ ప్రాంతం నందు 2004 సంవత్సరంలో అక్రమంగా కౌట్ల, స్వర్ణ వాసులను అటవీ ప్రాంతం నుంచి కాలిచేయించి దాదాపు 334 హెక్టార్ల భూమిని అటవీశాఖ వారు ఆధీనంలోకి తీసుకుని అట్టి రిజర్వ్ అటవీనందు హరితహారంలో భాగంగా మొక్కలు పెంపకం కొరకు వాడనున్నారు. రిజర్వ్ అటవీ నుంచి ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన వారు కావడం వలన ఇటీవల నిర్వహించిన పోడు భూముల సర్వేనందు వాళ్లకు అవకాశం రాలేదు. ఎప్పటికైనా ఆ భూములు మాకే సొంతం అవుతాయన్న ఉద్దేశంతో చెట్లను నరికి వేయడానికి గ్రామస్థులందరూ మంగళవారం రోజు అటవీ ప్రాంతానికి వెళ్తున్నారని సమాచారం మేరకు అటవీ సిబ్బంది, డివిజనల్ ఎస్పై, సిబ్బంది సహాయంతో రిజర్వు అటవీ ప్రాంతాన్ని ముందు జాగ్రత్తగా చర్యలు చేపట్టారు. అనంతరం కౌట్ల, శాంతినగర్, స్వర్ణ గ్రామాల అటవీ, పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఎఫ్ఆర్వోలు జైపాల్‌రెడ్డి, శ్రీదేవి, అవినాష్, రమేష్ రాథోడ్, సాహిద్, పుండలీక్, స్థానిక ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, అటవీశాఖ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టు ద్వారా కోతకు గురైన పంటపొలాలకు నేటికి పరిహారం అందలేదు

కడెం, ప్రభాతవార్త :



గత వర్షాకాలం వరదలకు కడెం ప్రాజెక్టు ద్వారా కోతకు గురైన పంట పొలలకు నేటికి పరిహారం చెల్లించలేకపోవడం బాధాకరమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టును సందర్శించి వారు మాట్లాడుతూ కడెం ప్రాజెక్టు మరమ్మత్తు పనుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. వరదలు వచ్చి సంవత్సర కాలం పూర్తయినా మళ్లీ వర్షాకాలం వచ్చిన మరమ్మత్తు పనులు నేటికి పూర్తికాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. గత వర్షాకాలం వరదలకు పంట పొలాలు కోతలకు గురై రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిన ప్రభుత్వం నేటికి నష్టపరిహారం అందించకపోవడం సరైనది కాదని మండిపడ్డారు. వెంటనే పొలాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రాజెక్టు మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మల్లేష్ యాదవ్, వాజిద్ ఖాన్, భూషణం, రఫిక్, రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు అందిస్తాం

### - ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ

మంథని - ప్రభాతవార్త

అర్హులైన జర్నలిస్టులందరికి త్వరలోనే ఇండ్ల స్థలాలను అందించే విధంగా కార్యక్రమాన్ని చేపట్టుతామని రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలో దొడి కొమురయ్య విగ్రహావిష్కరణ కు వచ్చిన సందర్భంగా మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లా డారు. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తుందని దీనిలో భాగంగారాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఇవ్వటం జరుగుతుం దన్నారు. అదేవిధంగా తన స్వంత ప్రాంతమైన మంథని నియోజక వర్గంలో సైతం అర్హులైన జర్నలిస్టులందరికి నివాసస్థలాలు అందించటానికి తాను తగిన విధంగా చర్యలు తీసుకుంటానని దీనిలో బాగంగా స్థానిక ఎమ్మెల్యే శ్రీదర్‌బాబుతో పాటు జడ్పీ చైర్మన్ పుట్ట మదుతో మాట్లాడి మంథనిలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలను అందించే విధంగా చర య్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా మంథని ప్రాంతంతో తనకు విడదీయలేని అనుబంధం ఉందన్నారు. ఈ సందర్భంగా మంథని ప్రెస్‌క్లబ్ పక్షాన ప్రెస్ అకాడమి చైర్మన్ అల్లం నారాయణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అద్యక్షుడు అంకరి కుమార్, ప్రధానకార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కొమురోజు చంద్రమోహన్, మహావాది సతీష్, మోత్కూరి శ్రీనివాస్, పెండ్యాల రాము, తగరం రాజు, కంది కృష్ణారెడ్డి, బాసాని సాగర్, గంధం అంజిబాబు, వొజ్జల శ్రీనివాస్, మాటేటి కుమార్, సురేష్, బండారి సమ్మయ్య, తాటి వ వాసు, ఆశోకన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 16న మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుని ఎన్నిక ఈ నెల 16వ తేదీన మంచిర్యాల వైశ్య భవన్‌లో నిర్వహిస్తున్నట్లు 2021-23 సంవత్సర అధ్యక్షులు దొంతుల ముఖేష్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. మంచిర్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా తాను పదవీ బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ నెల 9వ తేదీ ఆదివారం రోజున సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి సంఘం జమ ఖర్చుల బడ్జెట్ వివరాలు తెలియజేస్తూ బాడీ డిజల్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 16న నిర్వహించే ఎన్నికల్లో పోటీ చేసే వారు ఆర్యవైశ్య మహాసభ సభ్యత్వం తీసుకున్న వారు మాత్రమే అర్హులని సభ్యత్వం లేని వారు సభ్యత్వం తీసుకోవలసిందిగా మనవి చేసారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో భాగంగా ఈ నెల 12 తేదీ బుధవారం రోజున ఉదయం 10.00 గంటల నుండి 2.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడునుని 13వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు విత్ డ్రా చేసుకోవచ్చునని తెలిపారు. 16వ తేదీ ఆదిఇవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు లెక్కింపు నిర్వహించి సాయంత్రం 5.00 గంటలకు ఎన్నికైన నూతన అధ్యక్షుడిని ఎన్నికల అధికారులు ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.

## బీజేపీ కార్యాలయంలో మహానీయుల వర్దంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ తొలితరం పోరాట యోదుడు దొడ్డి కొమురయ్య, స్వా మి వివేకానంద వర్ధంతిని పురస్కరిం చుకుని సోమవారం పట్ట ణంలోని బిజెపి కార్యాలయంలో వారి చిత్రపటాలకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అద్యక్షుడు బూడిద తిరుపతి మాట్లాడుతూ ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ మీర్ అలీఖాన్ నేతృత్వంలో రజాకారులు జనగామ జిల్లాలో 1946-48 వరకు పీడిత ప్రజలపైన జరిగిన హింసను వ్యతిరేకించి రజాకార్లకు వ్యతిరేకంగా దొడ్డి కొమురయ్య కర్రలు, గొడ్డళ్లు, కత్తులతో దాడులు చేసి తరిమిన చరిత్ర అన్నారు. అదేవిధంగా యువతరానికి స్పూర్తిగా తన ప్రసంగాలతో స్వామి వివేకానంద ఉత్తేజాన్ని నింపారని వారికి జీవన తత్వ సిద్దాంతాన్ని భోధించి సమాజానికి దిశా నిర్ధేశం చేశారన్నారు. . ఈ కార క్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి సబ్బని సంతోష్, సీనియర్ నాయకులు కొండపాక సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, ఎడ్ల సాగర్, కాసర్ల సూర్య, గుమ్మడి నవీన్, ఆకుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం దరఖాస్తులు కలెక్టరేట్‌లో కాకుండా ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.25 ప్రకారం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని దీని కోసం దగ్గరలోని మీసేవా సెంటర్ లేదా ఇతర కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

## నిర్మల్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా టియుఎఫ్ఐడిసి స్కీం కింద జరుగుతున్న అభివృద్ధి పనులు ధర్మసాగర్ కట్టపై జరుగబోవు అభివృద్ధి పనుల గురించి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. పట్టణ శివారు ప్రాంతంలోని డంపింగ్ యార్డునఉ పరిశీలించి, పట్టణంలో చేపడుతున్న పారిశుద్య పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట నిర్మల్ మున్సిపల్ కమీషనర్ సివిఎన్ రాజు, టిపివో సుమలత, ఏఈ హరిభువన్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ దేవదాస్‌లు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఐక్యతతోనే సమస్యల పరిష్కారం చేసుకోవచ్చని తలమడుగు మండల ఆదివాసీ నాయక్ పోడు సేవా సంఘం మండల అధ్యక్షుడు దేవర పోచ్చన్న అన్నారు మంగళవారం మండలంలోని సాయిలింగి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అల్లూరి సీతారామ రాజు స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని కోరారు. అదేవిధంగా మండలంలోని త్రపి ఒక్క నాయకపోడు కులస్తులకు ఏ సమస్యలున్నా ఐక్యంగా ఉండి పరిష్కరించుకోవాలని సూచించారు. అదేవిధంగా మండలంలో గల భీమన్న దేవాలయాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఇందులో సంఘం నాయకులు కాంతారావు, మాజీ సర్పంచ్ దంతే రమేశ్, మాజీ ఎంపీటీసీ నాగయ్య, మాజీ ఎంపీటీసీ సుంకిడి భీమన్న, లింగి సర్పంచ్ జంగాల పోచన్న, అర్లి సర్పంచ్, నారా కిష్టన్న, నారా వెంకన్న నీలగిరి అశోక్ పాల్గొన్నారు.

## మత్సపారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరక్టర్‌గా క్రాంతి ఎన్నిక

మంథని - ప్రభాతవార్త

పెద్దపల్లి జిల్లా మత్స పారిశ్రామిక సహకర సంఘం డైరక్టర్‌గా మంథనికి మత్స పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పోతరవేన క్రాంతికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మంగళవారం డిఎఫ్ఓ భాస్కర్ అద్యక్షతన జరిగిన ఈ ఎన్నికలో జిల్లా మత్సపారిశ్రామిక సంఘం అధ్యక్షులు అందరు ఏకగ్రీవంగా క్రాంతికుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా క్రాంతికుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో చైర్మన్ నర్సయ్య సహకారంతో మత్సశాఖను మరింత బలోపేతం చేసి ప్రతి ఒక్క మత్సకారునికి తగువిధంగా ప్రభుత్వ ఫలాలు అందించేలా కృషిచేస్తానని ఆయన తెలిపారు. తనపైన నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన వారందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నిర్ధేశిత వార్షిక ఉత్పత్తి లక్ష్యం సాధించాలి

**-ఉత్పత్తి లక్ష్యసాధనలో ఈ మూడు నెలలే కీలకం**

**-రోజుకు 2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి**

**-వర్షాల వల్ల ఉత్పత్తి కుంటుపండకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి**

**-సింగరేణి చైర్మన్,ఎండి ఎన్.శ్రీధర్**

**-మొదటి త్రైమాసికంలో లక్ష్యాలు సాధించడం పై హర్షం**

నస్పూర్, ప్రభాతవార్త



ప్రస్తుతం ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ నిర్ధేశించుకున్న 75 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలంటే ఈ మూడు నెలలు అతి కీలకమైన, వర్షాకాలంలో ఉపరితల గనుల్లో ఉత్పత్తి కుంటు పడకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు ఇప్పటి నుండే చేపట్టాలని సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.శ్రీధర్ అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లను ఆదేశించారు. ఈ మూడు నెలల్లో రోజుకు 2లక్షల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో అన్ని ఏరియాల జీయంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. గత ఏడాది చరిత్రలో ఎన్నడూ లేనంతంగా భారీ వర్షాలు కురవడం వల్ల రెండో త్రైమాసికంలో అతి తక్కువ బొగ్గు ఉత్పత్తి జరిగిందని, ఈ ఏడాది జూలైలలో కొంత వర్షాభావ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఉత్పత్తి సాఫీగా జరిగేలా చూడాలన్నారు. ఒకవేళ వర్షాలు కురిసినప్పటికి ఓపెన్ కాస్ట్ గనుల్లో నీటి నిల్వ వల్ల బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా ఉండేందుకు ఇప్పటి వరకు భారీ పంపులను గనుల వద్ద ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తీసేయాలని పిలుపునిచ్చారు. వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో రవాణాకు ఆటంకం లేకుండా హాల్ రోడ్లను ఎప్పటికప్పుడు పటిష్టం చేయాలన్నారు. భూగర్భ గనుల్లో బొగ్గు ఉత్పత్తిపై వర్షాల ప్రభావం ఉండదు కనుక ఎక్కువ ఉత్పత్తి సాధించేందుకు కృషి చేయాలన్నారు. అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్ట్ నుంచి రోజుకు సగటున 7వేల టన్నులకు తగ్గకుండా బొగ్గు ఉత్పత్తి చేయాలని ఆదేశించారు. పలు ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించిన ఓవర్ బర్డెన్ కాంట్రాక్టులను ఇప్పటికే పూర్తి చేశామని, ఏరియాలో జనరల్ మేనేజర్లు నిర్ధేశిత లక్ష్యం మేరకు ఓవర్ బర్డెన్‌ను తొలగించేందుకు ఏజెన్సీల పనితీరును పర్యవేక్షించాలన్నారు. రానున్న వర్షాకాలంలో రోజుకు సగటున కనీసం 14.67 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీయాలని స్పష్టం చేశారు. జూలై నెలలో రోజువారీగా వివిధ ఏరియాలో సాధించాల్సిన బొగ్గు ఉతనపత్తి, బొగ్గు రవాణా లక్ష్యాలను ఆయన నిర్ధేశించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొదటి త్రైమాసికంలో సింగరేణి సంస్థ నిర్ధేశిత లక్ష్యాలు సాధించిందన్నారు. ఈ కాలానికి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 167 లక్షల టన్నులుగా నిర్ధేశించగా, దీనిని అధిగమించి 171 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించి 102 శాతంతో మందజంలో ఉందన్నారు. గత ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినట్లయితే ఈ మొదటి త్రైమాసికంలో బొగ్గు ఉతనపత్తిలో 1.09 శాతం వృద్ధిని, బొగ్గు రవాణలో 4.47 శాతం వృద్ధిని, ఓవర్ బర్డెన్ తొలగింపులో 8.91శాతం వృద్ధిని సింగరేణి సంస్థ నమోదు చేసింది. ఇదే ఒరవడితో ఈ ఏడాది కూడా నిర్ధేశిత లక్ష్యాలు సాధిస్తూ ముందుకు పోవాలని, వార్షిక ఉత్పత్తి లక్ష్యం 750 లక్షల టన్నులను అధిగమించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డైరెక్టర్(ఫైనాన్స్), పర్సనల్, అడ్వైజర్(ఫారెస్ట్రీ) సురేంద్ర పాండే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూమెంట్)జె.అల్విన్,జనరల్ మేనేజర్(కో ఆర్డినేషన్) ఎం.సురేషన, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) కె.సూర్యనారాయణ, జనరల్ మేనేజర్ (సీపీపీ) జక్కం రమేషన, జనరల్ మేనేజర్ (మెటీరియల్ ప్రొక్యూర్మెంట్) మల్లెల సుబ్బారావు, అన్ని ఏరియా నుంచి ఏరియాలో జనరల్ మేనేజర్లు కార్పోరేట్ నుంచి వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కలెక్టర్

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని చించోలి గ్రామానికి చెందిన కుడిమేత జంగు బాయి కుటుంబ సభ్యులను ఆదిలా బాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరామర్శించారు. గత వారం క్రితం మతిస్థిమితం లేని కుడిమేత జంగుబాయి అనే మహిళ చేసుకుంటూ ఆమె కుమారుడైన భీంరావును పోషించుకునేది. కొద్ది రోజుల క్రితం జంగుబాయిని హత్యాచారం చేసి హత్య చేయబడ్డ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరామర్శించారు. అంతేకాకుండా కుడిమేత జంగుబాయి యొక్క కుమారుడు భీంరావుకు ప్రభుత్వం తరపున ఇల్లు కట్టించి అంతేకాకుండా భీంరావు చదువుకి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. హత్య చేసిన నిందితులను చట్టరీత్య చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎమ్మార్వో పవన్‌చంద్ర, ఆర్ఐ నాగోరావ్, సర్పంచ్ జంగు పాల్గొన్నారు.

## ఘనంగా జోగురామన్న జన్మదిన వేడుకలు


ఉట్నూర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద ఆదిలాబాద్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే జోగురామన్న పుట్టిన రోజు సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జనార్ధన్ రాథోడ్ మాట్లాడుతూ జోగురామన్న నిండు నూరేళ్లు ఆయురోగ్యాలతో అష్టఐశ్వర్యలతో సుఖ: సంతోషాలతో బాగుండాలని, ప్రజాసేవలో ముందు ఉండి ప్రజలకు అన్ని విధాల సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుబాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ ఎంపీపీ పంద్రాజైవంత్‌రావు, జీవ వైవిద్య మేనేజ్‌మెంట్ జిల్లా కమిటీ సభ్యులు మర్సకోల తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ సలీమోద్దీన్, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్, చందూరి సర్పంచ్ ప్రకాష్, మార్కగూడ సర్పంచ్ భీంరావు, సీతారాం మాజీ ఎంపీటీసీ సత్యానంద్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కటం రమేశ్, సిడాం సోన్‌రావు, సాజిద్ అబుజూర్, జునేద్, కామెరి రాజు, మధు, సలాం, దేవ్‌రావు, సుభాష్, ప్రభాష్ నాయక్, ఇంద్రవెల్లి జడ్పీ హైస్కూల్ చైర్మన్ బాపురావు, భక్తు రాజన్న, ఫయాజ్ పాల్గొన్నారు.

## జై జవాన్, జై కిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

కడెం, ప్రభాతవార్త :



కడెం మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామానికి చెందిన నాంపెల్లి మల్లేష్ ది రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబం. రోజువారి కూలీ చేస్తూ భార్య రెండేళ్ల కుమారుడు, వృద్ధురాలైన తల్లిని పోషిస్తున్నాడు. దురదృష్టవశాత్తు 18 నెలల క్రితం బైక్ నడుపుతూ అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. కదలలేని స్థితిలో ఉన్న మల్లేష్‌కు అప్పుచేసి వైద్యం చేయించారు. మల్లేష్ వెన్నుపూస నరాలు దెబ్బతిన్నాయి. వైద్యానికి రూ.4 లక్షల నుంచి 5 లక్షల ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అంతడబ్బు పెట్టి వైద్యం చేయించే స్థోమత లేకపోవడంతో 18 నెలలు మంచానికే పరిమితం అయ్యాడు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి నా కొడుకు వైద్యానికి సాయం చేయగలరని తల్లి వేడుకుంటుంది. విషయం తెలుసుకున్న మన జై జవాన్, జై కిసాన్ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం రోజు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మల్లేష్ తల్లికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మాట్లాడుతూ ఇంక ఎవరైనా దాతలు యువజన సంఘాలు ముదుకు వచ్చి తోచిన సాయం చేయాలని అన్నారు. ఈ సహాయ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ, యెల్లంకి భూపాల్, భుగ్గారాం, లింగన్న, జాడ ఇందూర్, జాడి గంగాధర్, శేఖర్, దుర్గం ప్రశాంత్, అంకంపేట గంగాధర్, మక్కి శ్రీకాంత్, కొండూర్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## హత్యాచార నిందితులను ఉరితీయాలి

**-బహుజన సంఘాల నాయకుల డిమాండ్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ధన్నోర(బి) గ్రామంలో ఇటీవల జరిగిన హత్యాచార ఘటనకు కారుకులైన నిందితులను ఉరితీయాలని బహుజన సంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు దళిత, ఆదివాసీ సంఘాల నాయకులు మాట్లాడారు. అత్యంత పాశవికంగా కుడ్మెత జంగుబాయిని హత్యాచారం చేసి హత్య చేసి ఎవరు గుర్తు పట్టకుండా బావిలో పడేశారని, ఈ ఘటనకు కారకులైన నిందితులను ఉరి తీయాలన్నారు. ఈ ఘటన జరిగి 15 రోజులు గడుస్తున్న స్థానిక ఎమ్మెల్యే రేఖానాయక్ స్పందించక పోవడం దారుణమన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే మనోహర్, ప్రధాన కార్యదర్శి కాంరాజ్, ఖానాపూర్ నియోజక వర్గ భీం ఆర్మీ అధ్యక్షుడు దత్త, బీఎస్పీ ఖానాపూర్ నియోజ వర్గ ఉపాధ్యక్షుడు శివాజీ, నాయకులు సోయం రాందాస్, సునీల్, ఆర్పీఐ మండల అధ్యక్షుడు బాబాసాహెబ్, భీం ఆర్మీ మండల అధ్యక్షుడు ఉత్తం, తుడుందెబ్బ మండల ఉపాధ్యక్షుడు గెడం భారత్ పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాల పంపిణీ

ఉట్నూర్, ప్రభాతవార్త:



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోడు భూములకు పట్టాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉట్నూర్ పట్టణంలోని కేబీ కాంప్లెక్స్‌లో జరిగిన పోడు పట్టాల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అటవీ దేవాదాయ న్యాయ శాఖ మంత్రి వర్యులు ఇంద్రకరణ్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పట్టాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి, బోథ్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు రాథోడ్ బాపురావు, రేఖాశ్యామ్ నాయక్, ఐటీడీఏ పీఓ చహత్‌బజా పాయ్, డీడీ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

## క్విజ్‌పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అఖిల భారత స్థాయిలో మంగళవారం టీఎస్ మోడల్ స్కూల్ ఆసిఫాబాద్‌లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో కాగజ్‌నగర్ మండలం గన్నారం పాఠశాల విద్యార్థులు తీగల పూజ, రెడ్డి అంజలి ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బిక్షపతి తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రూ. 7,500 నగదుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారని తెలిపారు. అదే విధంగా ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అఖిల భారత స్థాయిలో మండల



స్థాయిలోని నిర్వహించిన పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రూ. 5 వేల నగదు బహుమతి సాధించినట్లు తెలిపారు. క్విజ్ పోటీల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షపతి, పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.